జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

భద్రాద్రి కొత్తగూడెం

శనివారం | 13 | డిసెంబర్ | 2025 ◆ పేజీలు : 4

## ముక్కోటి ఏకాదశి గోడ పత్రికలను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

- భక్తుల వసతి సౌకర్యాలపై ఈనెల 15న సమీక్ష సమావేశం



**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 12, ప్రజాజ్యోతి:** ఈనెల 29 , 30 వ తేదీలలో జరిగే ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులకు తెలిసే విధంగా ముద్రించిన గోడ పత్రికలను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ లో ఆవిష్కరించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి వారి తెప్పోత్సవం

మిగతా 2 లో...

# రెండవ విడత పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 12, ప్రజా జ్యోతి:** జిల్లాలో రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను పూర్తిస్థాయిలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, జనరల్ అబ్జర్వర్ సర్వేశ్వర్ రెడ్డి, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ లావణ్య, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, పోలీసు అధికారులు, ఎన్నికల సిబ్బందితో టెలీకాన్ఫరెన్స్ ద్వారా జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. మొదటి విడత పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించిన అధికారులు, సిబ్బందిని అభినందించారు. మొదటి విడత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని రెండవ విడతలో ఎలాంటి లోపాలకు తావులేకుండా ఖచ్చితమైన ప్రణాళికతో ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఎన్నికల సిబ్బందికి తాగునీరు, భోజనం, విద్యుత్, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లు వంటి అన్ని సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, రిజిస్టర్లు , ఇతర ఎన్నికల సామగ్రిని నిర్ణీత ప్రకారం పోలింగ్ కేంద్రాలకు సమయానుసారంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సామాగ్రి తరలింపుకు అవసరమైన వాహనాలను పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని, ఏదైనా ఆలస్యం చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో రద్దీ ఏర్పడకుండా తగిన ఏర్పాటు చేయాలని, ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్ రిజిస్టర్‌ను కచ్చితంగా నిర్వహించాలన్నారు. ప్రతి ఓటరును రిజిస్టర్‌తో సరిపోల్చి ధృవీకరించిన తరువాతే ఓటు వేయడానికి అనుమతించాలని, దొంగ ఓట్లకు ఎట్టి పరిస్థితుల్లో చోటు ఇవ్వకూడదని అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్‌ను తప్పనిసరిగా

మిగతా 2 లో...

## పదిమంది మావోయిస్టుల లొంగుబాటు

- లొంగిపోయిన వారిపై 33 లక్షల రివార్డ్



**చర్ల, డిసెంబర్ 12:(ప్రజాజ్యోతి):** ఛత్తీస్ గఢ్ లోని సుక్మాలో ప్రభుత్వ పునరావాస విధానం భద్రతా దళాల చర్యల వలన నక్సలైట్ల లొంగుబాటు ప్రక్రియ కొనసాగుతోంది. ఈ క్రమంలో, శుక్రవారం 10 మంది మావోయిస్టులు హింస మార్గాన్ని విడిచిపెట్టి జనజీవన స్రవంతిలోకి తిరిగి రావాలని నిర్ణయించుకుని పోలీస్ ల ముందు లొంగిపోయారు వీరిలో ఆరుగురు మహిళా మావోయిస్టులు ఉన్నారు, వీరికి రూ. 33 లక్షల రివార్డు ప్రకటించారు. నక్సలైట్ల లొంగుబాటు సమయంలో పోలీసు అధికారులు ఉన్నారు. లొంగిపోయిన మావోయిస్టులలో పీ ఎల్ జి ఏ బెటాలియన్ నంబర్ 1కి చెందిన ఒక ప్లాటూన్ కమాండర్ (సి వై పీ సి ఏం ర్యాంక్),

మిగతా 2 లో...

## మాట ఇస్తే తప్పని పార్టీ... మద్దతు ఇచ్చే అభ్యర్థులకు అండగా ఉండండి

- అలవి కాని హామీలను కాదు అంతకు ముందు చేసిన అభివృద్ధిని చూడండి
- బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులును గెలిపించండి
- మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు



**ములకలపల్లి, డిసెంబర్ 12, ప్రజా జ్యోతి** : ప్రజలకు హామీ ఇస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఆ మాట తప్పకూడదని ఆలోచించే పార్టీ మద్దతు ఇచ్చే అభ్యర్థులకు ఓటు వేయాలని, ఇప్పుడు అలవి కాని హామీలు ఇచ్చే పార్టీలను కాకుండా అంతకు ముందు చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులకు అండగా ఉంటు ఓటేసి అఖండ మెజార్టీ తో గెలిపించాలని అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు కోరారు. మండలంలోని జగన్నాధపురం,వి.కె రామవరం గ్రామంలో పంచాయతీలలో విస్తృతంగా పర్యటించి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. అభ్యర్థుల గెలుపు కోరుతూ గ్రామాలలో బైక్ ర్యాలీలు

మిగతా 2 లో...

## కాంగ్రెస్ పార్టీకి సీనియర్ నాయకుడు

# భూక్యా దళ్ సింగ్ రాజీనామా..

- స్థానిక సంస్థల ఎన్నికల వేళ నియోజకవర్గంలో కాంగ్రెస్ కు షాక్
- భవిష్యత్ కార్యాచరణను త్వరలోనే ప్రకటిస్తానని వెల్లడి.



**టేకులపల్లి,డిశంబర్12,ప్రజాజ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు భూక్య దళ్ సింగ్ నాయక్ ఆయన భార్య సూక్కాల బోడు,మాజీ సర్పంచ్ గంగాబాయి శుక్రవారం ఆ పార్టీకి రాజీనామా చేశారు. శుక్రవారం టేకులపల్లి మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ మేరకు నిర్ణయం వెలువరిస్తూ భావోద్వేగానికి గురయ్యారు. కాంగ్రెస్ పార్టీలో 1987లో ప్రారంభమైన తన రాజకీయ జీవితం 2025లో ఆ పార్టీతో బంధం తెగిపోవడం తన గుండెలు పగిలే విషయమన్నారు. టేకులపల్లి మండలానికి చెందిన గోనెల నారాయణ, మాజీ మంత్రి రాత్రెడ్డి వెంకట్ రెడ్డి శిష్యుడిగా, వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి

మిగతా 2 లో...

# కాంగ్రెస్ పార్టీకి సీనియర్ నాయకుడు భూక్యా దళ్ సింగ్ రాజీనామా..



(మొదటి పేజీ తరువాయి...)
అభిమానిగా ఉంటూ.. కాంగ్రెస్ పార్టీలో ఎందరో పార్టీలు మారుతూ వచ్చినా మండలంలో తానొక్కడినే పార్టీ మారకుండా ఉండి కాంగ్రెస్ ఉనికి కోల్పోకుండా చూసినట్లు చెప్పారు. అటువంటి తనను పార్టీలో ఎన్నో అవమానాలకు గురిచేసినట్లు పేర్కొంటూ దళ్ సింగ్ నాయక్ దంపతులు కన్నీటి పర్యంతమయ్యారు. తన రాజకీయ భవిష్యత్ కార్యచరణను త్వరలో ప్రకటిస్తానని తెలిపారు. దళ్ సింగ్ నాయక్ నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ 1999 పార్టీ ఇల్లెందు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందారు.కష్టనష్టాలు అధిగమిస్తూ ఒకే మాట మీద ఒకే పార్టీలో ఉంటూ పార్టీ పార్టీ అధిష్టానం ఎమ్మెల్యే, స్థానిక ఎలక్షన్లలో అభ్యర్థులకు కేటాయించిన సీట్లలో పోటీ చేసిన అభ్యర్థులను గెలిపించుకోవడం లక్ష్యంగా పనిచేసిన నేను నిరాశతో పార్టీ నుంచి వైదొలగడం చాలా బాధాకరమని ఆయన ఆరోపించారు.

# పదిమంది మావోయిస్టుల లొంగుబాటు







(మొదటి పేజీ తరువాయి...)
దర్భా డివిజన్ కు చెందిన ఇద్దరు ఏరియా కమిటీ సభ్యులు (ఏ సి ఏం ), పీ ఎల్ జి ఏ మిలిటరీ ప్లాటూన్ నంబర్ 31కి చెందిన ఒక పీ పీ సి ఏం సభ్యుడు, పీ ఎల్ జి ఏ మిలిటరీ ప్లాటూన్ నంబర్ 26కి చెందిన ఒక పీ పీ సి ఏం సభ్యుడు, గొల్లపల్లి ఎల్ ఓ ఎస్ కి చెందిన ఇద్దరు సభ్యులు, ముగ్గురు పార్టీ సభ్యులు (పీ ఏం ) ఉన్నారు. లొంగిపోయిన మావోయిస్టు కార్యకర్తలు ఒక ఏ కె –47, రెండు ఎస్ ఎల్ ఆర్ రైఫిల్స్, ఒక స్టెన్ గన్ , ఒక బి జి ఎల్ లాంచర్ ను భద్రతా దళాలకు అప్పగించారు, దీనికి మొత్తం రూ. 8 లక్షల రివార్డును ప్రకటించారు. బస్తర్ రేంజ్ ఇన్ స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సుందర్ రాజ్ పట్టిలింగం మాట్లాడుతూ, సుక్మా జిల్లాలో 10 మంది మావోయిస్టు కేడర్లకు పునరావాసం కల్పించడం హింసాత్మక ప్రజా వ్యతిరేక మావోయిస్టు భావజాలం ముగింపు దగ్గర పడిందని నిరూపిస్తుందని అన్నారు. ప్రజలు "పునా మార్గెం: పునరావాసం ద్వారా పునరుజ్జీవనం" చొరవపై విశ్వాసం ఉంచుతున్నారు అని శాంతి, గౌరవం శాశ్వత పురోగతి మార్గాన్ని ఎంచుకుంటున్నారు అని ఛత్తీస్ గఢ్ ప్రభుత్వం, భారత ప్రభుత్వం, బస్తర్ పోలీసులు, స్థానిక పరిపాలన భద్రతా దళాలు ఈ ప్రాంతంలో శాంతిని నెలకొల్పడానికి పునరావాసాన్ని నిర్ధారించడానికి సమగ్ర అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడానికి పూర్తిగా కట్టుబడి ఉన్నాయి అని అన్నారు . గత 11 నెలలుగా బస్తర్ పరిధిలోని 1,514 మందికి పైగా మావోయిస్టు కార్యకర్తలు హింసను విడిచిపెట్టి జనజీవన స్రవంతిలో చేరాలని నిర్ణయించుకున్నారని ఆయన పేర్కొన్నారు. పొలిట్ బ్యూరో సభ్యుడు దేవ్ జీ, డీకేఎస్ జెడ్ సీ సభ్యుడు పాపారావు , దేవా (బార్సే దేవా) ఇతరులతో సహా మిగిలిన మావోయిస్టు కార్యకర్తలు హింసను త్యజించి జనజీవన స్రవంతిలో చేరడం తప్ప వేరే మార్గం లేదు అని అన్నారు .నేటి చర్య తర్వాత, జిల్లాలో మొత్తం 263 మంది మావోయిస్టు కార్యకర్తలు హింసను విడిచిపెట్టి 2025 సంవత్సరంలో జనజీవన స్రవంతిలో చేరారని పోలీసు సుక్మా సూపరింటెండెంట్ తెలియజేశారు.

# రెండవ విడత పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)
అమలు చేసి, వీడియో కెమెరాలు బ్యాలెట్ బాక్సులను నిరంతరం పర్యవేక్షించే విధంగా అమర్చాలని సూచించారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్స్‌లను తరలించేందుకు అవసరమైన వాహనాలు ముందుగానే సిద్ధంగా ఉంచి, నిర్ణీత రూట్‌మ్యాప్ ప్రకారం తరలించాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయడంతో పాటు, రెండు వేలకుపైగా ఓటర్లు ఉన్న జగన్నాధపురం, నరసాపురం, పెద్దిరెడ్డిగూడెం, వినాయకపురం, చంద్రుగొండ, చుంచుపల్లి, దమ్మపేట తదితర ప్రాంతాల్లో అదనపు సిబ్బందిని మోహరించాలని ఆదేశించారు. కౌంటింగ్ హాళ్లలో అవసరమైనన్ని టేబుళ్లు ఏర్పాటు చేసి ప్రక్రియను సజావుగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆదివారం పోలింగ్ రోజున ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఓటింగ్ జరుగనున్నందున, ఓటర్లలో అవగాహన పెంచేందుకు పంచాయతీ వాహనాల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని అధికారులు తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నందున పోలింగ్ అనంతరం ర్యాలీలు, విజయోత్సవాలు నిర్వహించేందుకు అనుమతి లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల సిబ్బందికి భోజనం, తాగునీరు, రవాణా వంటి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని సంబంధిత శాఖలకు ఆదేశించారు. అనంతరం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ, రెండవ విడత ఎన్నికలు పూర్తి శాంతి భద్రతల మధ్య జరగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని తెలిపారు. పోలీసులు, ఎన్నికల సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పోలింగ్ ముగిశాక కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# ముక్కోటి ఏకాదశి గోడ పత్రికలను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

(మొదటి పేజీ తరువాయి...)
, ఉత్తర ద్వార దర్శనంనకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చే విధంగా పూర్తి సమాచారం తెలియడానికి గోడపత్రికలను ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే కాకుండా రాష్ట్రమంతటా అంటించడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా భక్తులకు కల్పించవలసిన వసతి సౌకర్యాల గురించి , తదితర ఏర్పాట్లపై ఈనెల 15న సోమవారం మధ్యాహ్నం 3:30 గంటలకు సబ్ కలెక్టర్ రేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో డివిజనల్ లెవెల్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, ముక్కోటి ఏకాదశి కార్యక్రమాన్ని పురస్కరించుకొని తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనంనకు వివిధ రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు కల్పించవలసిన వసతి సౌకర్యాలపై సంబంధిత డివిజన్ అధికారులు పూర్తిస్థాయి నివేదికలతో సకాలంలో హాజరు కావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో దామోదర్ రావు ,అర్చక స్వాములు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వల్లాల రంజిత్ ఇంటింటి ప్రచారం



**ఇల్లందు టౌన్, డిసెంబర్ 12, ప్రజాజ్యోతి:** మండలంలోని బాలాజీ నగర్ గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పాయం స్వాతి, రెండవ వార్డు సభ్యుడు వల్లాల రంజిత్ ను గెలిపించాలని శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య సహకారంతో పంచాయతీ ఎంతో అభివృద్ధి చెందిందని, మరోసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తామని 2వ వార్డు సభ్యుడు వల్లాల రంజిత్ తెలిపారు. ప్రజలు కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యుల వైపే ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రుద్ర రామస్వామి, ఆరకల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# మండలాన్ని అభివృద్ధి చేస్తా

♦ •ఆర్ కొత్తగూడెం సర్పంచ్ తుర్రం రవి



**చర్ల, డిసెంబర్ 12:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో గురువారం గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాల్లో ఆర్ కొత్తగూడెం పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన తుర్రమ్ రవి 200 ఓట్ల పైచిలుకు మెజారిటీతో ఆర్ కొత్తగూడెం పంచాయతీ సర్పంచ్ గా ఎన్నుకోబడ్డారు .ఈ సందర్భంగా తుర్రం రవి మాట్లాడుతూ ఆర్ కొత్తగూడెం ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ నా మీద నమ్మకం ఉంచి మండల అభివృద్ధికి కృషి చేసేలాగా నన్ను ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని మండల అభివృద్ధికి ఏమాత్రం అలసత్వం చూపనని పార్టీలకి అతీతంగా పనిచేసి మీరందరూ నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకుంటూ ప్రభుత్వం నుంచి పేదలకు చేకూరే పథకాలన్నీ వారికి అందేలా చూస్తానని తనను గెలిపించిన ఆర్ కొత్తగూడెం ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మాట ఇస్తే తప్పని పార్టీ... మద్దతు ఇచ్చే అభ్యర్థులకు అండగా ఉండండి



(మొదటి పేజీ తరువాయి...)
నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఆయన పాల్గొని మాట్లాడుతూ జగన్నాధపురం, వి.కె రామవరం గ్రామం లో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిలు గడ్డం నాతానియేలు, ఊకె అది లక్ష్మి ల ఎన్నికల గుర్తు కత్తెర గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలతో అధికారంలోకి వచ్చి ఏ ఒక్క హామీను నెరవేర్చలేదని ఆరోపించారు. కెసిఆర్ ప్రభుత్వం గతంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందించారని గుర్తు చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, కెసిఆర్ కిట్, పోడు భూములకు పట్టాలు, అనేక మారుమూల గ్రామాలలో సిసి రోడ్లు తారు రోడ్లు ఏర్పాటు చేశారని అన్నారు. మరల సంక్షేమ పథకాలు ప్రజలకు అందాలంటే బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తాండ్ర రాంబాబు, నందమూరి సురేష్, ఇనుగంటి రాము, నందమూరి మురళి, సిపిఐ నాయకులు జబ్బర్, సమ్మయ్య, కర్ణాటక రమేష్, పలగాని చెన్నకేశవులు, ప్రగడ రమేష్, యాదగిరి, కందుకూరి సత్యనారాయణ,బొంతు నందు, సోహెల్, సలీం, తదితరులు పాల్గొన్నారు.

# దనసరి స్రవంతి గెలుపుకై ప్రచారం



**ఇల్లందు, డిసెంబర్ 12, ప్రజాజ్యోతి:** మండలంలోని తిలక్ నగర్ గ్రామపంచాయతీ సిపిఐ మద్దతుతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి దనసరి స్రవంతిని గెలిపించాలని శుక్రవారం కాంగ్రెస్, సిపీఐ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. గత పంచాయితీ సర్పంచ్ గా దనసరి స్రవంతి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, పంచాయితీని అభివృద్ధి చేయడం జరిగింది. మరో మారు దనసరి స్రవంతి ని గెలిపిస్తే ఎమ్మెల్యే కోరం కనకయ్య సహకారంతో పంచాయతీని మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఈసం లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు దనసరి రాజు, ఎట్టి హరికృష్ణ, పూనెం మధు, సిపిఐ మండల కార్యదర్శి బొప్పిశెట్టి సత్యనారాయణ, కాంగ్రెస్, సిపిఐ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఇందిరానగర్ ప్రజలందరూ పాయం లలిత వైపే

- -మరో మారు గెలిపించేందుకు సిద్ధంగా ఉన్న ఓటర్లు
- -ఎమ్మెల్యే కోరం కనకయ్య సహకారంతో అభివృద్ధిలో పరుగులు





**ఇల్లందు, డిసెంబర్ 12, ప్రజాజ్యోతి:** ఇల్లందు మండలంలోని ఇందిరానగర్ గ్రామపంచాయతీ ప్రజలు మాజీ, ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పాయం లలిత వైపే మొగ్గు చూపుతున్నారు. పంచాయతీ పరిధిలో ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా సర్పంచ్ పాయం లలిత–భార్గవ్ దంపతులు తామున్నామని అండగా ఉంటూ భరోసా ఇస్తున్నారు. ముఖ్యంగా మాజీ జెడ్పీ చైర్మన్, ప్రస్తుత ఎమ్మెల్యే కోరం కనకయ్య సహకారంతో, మాజీ వైస్ ఎంపీపీ మండల రాము ఆధ్వర్యంలో ఇందిరానగర్ పంచాయతీని అన్నిరంగాల్లో అత్యధిక నిధులతో అభివృద్ధి చేయడం జరిగింది. దీంతో పంచాయతీలోని ప్రజలందరూ మరోసారి ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆశీస్సులతో ఇందిరా నగర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉన్న పాయం లలితను గెలిపించేందుకు కంకణ బద్ధులే ఉన్నారు. ఇందిరానగర్ పంచాయతీ ప్రజల ప్రేమ, అనురాగాలను తాము ఎప్పటికీ మరిచిపోమని, వారి దీవెనలతో పంచాయతీని మరింత అభివృద్ధి చేస్తామని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పాయం లలిత–భార్గవ్ దంపతులు కోరుకుంటున్నారు. ప్రచారంలో సైతం వారికి ప్రజల నుండి అనుహ్య స్పందన వస్తుందని, పాయం లలిత – భార్గవ్ దంపతులను తమ కుటుంబ సభ్యుల మాదిరిగానే భావిస్తామని ఆ పంచాయతీ ప్రజలు పేర్కొనడం విశేషం.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిషోర్ నాయక్ ఘన విజయం



**బూర్గంపహాడ్,డిసెంబర్12(ప్రజా జ్యోతి ):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని మేజర్ పంచాయతీ సారపాక ఎన్నికల్లో కాంగ్రెస్, తెలుగుదేశం, సిపిఐ,సీపిఎం బలపర్చిన మిత్రపక్షాల అభ్యర్థి గుగులోత్ కిషోర్ నాయక్ సమీప ప్రత్యర్థి ధారవత్ చందు నాయక్ పై 2990 ఓట్ల తో ఘన విజయం సాధించారు.పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆశీస్సులతో బరిలోకి దిగిన కిషోర్ నాయక్ కు సారపాక ప్రజలు బ్రహ్మ రథం పట్టారు. కిషోర్ నాయక్ కు 4945 ఓట్లు రాగా సమీప ప్రత్యర్థి చందు నాయక్ కి 1955 ఓట్లు వచ్చాయి. అత్యధిక వార్డులు కూటమి అభ్యర్థులు కైవసం చేసుకున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి కిషోర్ కు మద్దతుగా గత కొన్ని రోజులుగా కాంగ్రెస్, తెలుగుదేశం, సిపిఐ,సీపిఎం,ఐటిసీ టిఎన్టియుసి,ఐఎన్టియుసి, ఇండిపెండంట్ నాయకులు ,కార్యకర్తలు గ్రామంలో విస్తృతంగా వాడ వాడలా తిరిగి విస్తృత ప్రచారం చేసి కిషోర్ నాయక్ విజయానికి బాటలు వేశారు.తనను అత్యధిక మెజార్టీతో గెలిపించిన ప్రతి ఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకంతో ఇంత మెజార్టీ ఇచ్చిన పంచాయతీ ప్రజలకు రుణపడి ఉంటా అని అన్నారు.సారపాక సమగ్ర అభివృద్ధికి, మానిఫెస్టో అమలుకు కట్టుబడి ఉన్నానని కిషోర్ నాయక్ తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ కి చెందిన కన్నేదారి రమేష్ ను ఉప సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# పంచాయతీ పీఠం...కాంగ్రెస్ వశం...

- హస్తానికే మండల వాసుల ఓటు
- అధికార పార్టీ వైపే ప్రజల చూపు
- ఫలించిన మాజీ శాసనసభ్యులు పొదెం వీరయ్య పర్యటన







**చర్ల, డిసెంబర్ 12:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో గురువారం గ్రామ పంచాయతీ ఎన్నికల సమరంలో చర్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ పదవికి అభ్యర్థులలో నువ్వా నేనా అన్నట్లు సాగిన ప్రచారంతోపాటు ఓటర్ల లెక్కింపు కూడా అలానే సాగింది .తీవ్ర ఉత్కంఠతలో చివరకి చర్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ పీఠం కాంగ్రెస్ వశం అయింది .ఎన్నికల నామినేషన్ తర్వాత నుండి కాంగ్రెస్ పార్టీలో కలిగిన విభేదాలతో పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి ఏ పార్టీ బలపరిచిన అభ్యర్థి అవుతారు అని మండల వాసులు ఆసక్తిగా తిలకించారు. గురువారం సర్పంచ్ ఎన్నికలు ముగిసేంతవరకు అభ్యర్థులను బలపరిచిన పార్టీలు విజయం తమదే అన్న ధీమాతో ఉండగా ఉత్కంఠ భరితమైన ఎన్నికల ఫలితాలు ప్రజలు చర్చించుకున్న దానికి విభిన్నంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి పట్టం కట్టారు. కాంగ్రెస్ పార్టీలో గల విభేదాలు పంచాయతీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థికి ఏమాత్రం ప్రభావం చూపలేకపోయింది .మొదట నుండి కాంగ్రెస్ వాదులము మేమే అని చెప్పిన వర్గానికి చెందిన పూజారి సామ్రాజ్యం చర్ల మండల మేజర్ సర్పంచ్ గా మండల ప్రజల చేత ఎన్నుకోబడ్డారు. ఈ ఫలితంలో మాజీ సర్పంచ్ కాపుల కృష్ణార్జులరావు ప్రభావము కలిసివచ్చింది గతంలో చేసిన మంచి పనులు మండల అభివృద్ధికి చేసిన కార్యక్రమాలు అతనిపై మండల ప్రజలకు ఉన్న నమ్మకాన్ని మరోసారి నిరూపించింది. కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థిని గెలిపించినట్లయితే నా వంతుగా నేను మండలను అభివృద్ధి చేస్తాను అన్న నినాదంతో ముందుకు వెళ్లిన మాజీ సర్పంచ్ కాపుల కృష్ణార్జునరావు ను మండల వాసులు నమ్మారు .ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటామని మండల అభివృద్ధికి దోహదపడతామని కాంగ్రెస్ ప్రభుత్వం నుండి అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందేలా చూస్తామని పంచాయతీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని చెప్పిన కాంగ్రెస్ అభ్యర్థి పూజారి సామ్రాజ్యాన్ని మండల వాసులు ఎన్నుకున్నారు .ఈ విజయంతో చర్ల మండల కాంగ్రెస్ పార్టీలో విజయోత్సాహం నెలకొన్నది ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసినా కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి విజయాన్ని అడ్డుకోలేకపోయారని కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు అన్నారు. కాంగ్రెస్ ఫలితంలో మాజీ శాసనసభ్యులు పొదెం వీరయ్య ప్రచారం కూడా దోహద పడిందని మండల వాసులు చర్చించుకున్నారు. కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి పూజారి సామ్రాజ్యానికి ఓటు వేయండి నా వంతు సహాయ సహకారాలు పూర్తిగా అందించి చర్ల మండల అభివృద్ధి చేసి చూపుతాను అన్న మాజీ సర్పంచ్ కాపుల కృష్ణార్జునరావు మాటలను గతంలో అతను చేసిన అభివృద్ధి కార్యక్రమాలను మండల ప్రజలు విశ్వసించి అతనిపై నమ్మకం ఉంచి కాంగ్రెస్ పార్టీకి విజయం అందించారు . ఈ ఫలితంతో చర్ల మండల వాసులు అభివృద్ధిని కోరుకుంటున్నారని ఎవరైతే అభివృద్ధి చేస్తామని అన్నారో గతంలో వారు చేసిన మండల అభివృద్ధిని కృషిని చూసి వారికి తమ మద్దతు తెలిపారని మండలవాసులు చర్చించుకున్నారు. ఏది ఏమైనా గ్రామపంచాయతీ ఎన్నికలలో అభ్యర్థులు మండలానికి ఇచ్చిన హామీలను 100% నెరవేర్చి చర్ల మండలాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని మండలవాసులు కోరుకున్నారు.

# భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ పూనెం కృష్ణ అభ్యర్థి ఘూణ విజయం



**భద్రాచలం టౌన్, డిసెంబర్ 12(ప్రజాజ్యోతి )** తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భద్రాచలం మేజర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో త్రిముఖ పోటీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పూనెం కృష్ణ ఘణ విజయం సాధించారు. భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ బలపరిచిన కుటమీ అభ్యర్థి మానే రామకృష్ణ పై సుమారు 1400 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు గత 13 సంవత్సరాల క్రితం జరిగిన గ్రామ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూక్యా శ్వేతా విజయం సాధించగా 2025లో నిర్వహించిన ఎన్నికల్లో అభ్యర్థి విజయం సాధించారు. సర్పంచ్ అభ్యర్థి విజయంతో సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా విజయం పొందిన సర్పంచ్ అభ్యర్థి పూనెం కృష్ణ మాట్లాడుతూ తాను చెప్పిన విధంగా భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ అభివృద్ధిలో ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. ప్రతి వార్డులో ప్రజలకున్న సమస్యలన్నీ దృష్టిలో ఉంచుకొని ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తానని, భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీని తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధిలో ముందు భాగంలో ఉంచుతానని పూనెం కృష్ణ అన్నారు. అనంతరం జరిగిన వార్డు సభ్యులలో 16వ అభ్యర్థి రత్నం కవిత ఉప సర్పంచిగా వార్డు సభ్యులు మద్దతు తెలిపారు.

# ప్రజాల అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తా-నిమ్మల సంపత్ రెడ్డి.

**పాల్వంచ(టౌన్),డిసెంబర్ 12(ప్రజా జ్యోతి ):** పాల్వంచ మండల పరిధిలోని ప్రభాకర్ నగర్ గ్రామపంచాయతీ నాలుగో వార్డు నుండి బిఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న నిమ్మల సంపత్ రెడ్డి ఎన్నికల ప్రచారం జోరందుకుంది.గత స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు మెంబర్ గా విజయం సాధించిన సంపత్ రెడ్డి, గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం అనేక పనులను ముందుకు నడిపినందుకు ప్రజల్లో మంచి ఆదరణ పొందారు.గ్రామంలో రోడ్ల మరమ్మత్తులు,లైట్లు,నీటి సమస్యల పరిష్కారం వంటి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో తన వంతు కృషి చేసినట్లు గ్రామస్థులు గుర్తు చేసుకుంటున్నారు.ప్రజల నమ్మకాన్ని మరింత బలపరుచుకునేందుకు ఈసారి కూడా వార్డు మెంబర్ గా పోటీ చేస్తున్న ఆయన,గ్యాస్ పొయ్యి గుర్తు పై ఓటేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరుతున్నారు.విద్యావంతుడైన అభ్యర్థిని గెలిపించడం ద్వారా వార్డులో మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని,అంతేకాక ఉపసర్పంచ్ పదవి పొందే అవకాశం ఉండటం గ్రామానికి ప్రయోజనకరమని స్థానికులు భావిస్తున్నారు.ఎన్నికలు సమీపిస్తున్న వేళ నిమ్మల సంపత్ రెడ్డి ప్రచారం మరింత ఊపందుకుంటోంది.



## ఐఈడి పేలి మహిళకు గాయాలు

**చర్ల, డిసెంబర్12: (ప్రజా జ్యోతి ):** ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా ఫర్సేగఢ్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలో గురువారం మావోయిస్టులు అమర్చిన ప్రెషర్ ఐ ఈ డి పేలడం వల్ల ఒక గ్రామీణ మహిళ తీవ్రంగా గాయపడింది.గురువారం ఒక గ్రామీణ మహిళ ఆవులను మేపడానికి చుచ్కొంట అడవికి వెళ్ళింది, అక్కడ సాయంత్రం 4:00 గంటలకు, మావోయిస్టులు అమర్చిన ప్రెషర్ ఐ ఈ డి పేలి, ఆమె కాలికి తీవ్రంగా గాయమైంది.గాయపడిన గ్రామీణ మహిళ లచ్చి మాద్వి, బామన్ భార్య, వయస్సు 24, చుచ్కొంట, పోలీస్ స్టేషన్ ఫర్సేగఢ్ లో నివసిస్తూ ఉన్నది . ప్రథమ చికిత్స అనంతరం గాయపడిన గ్రామీణ మహిళను సరైన చికిత్స కోసం బీజాపూర్ జిల్లా ఆసుపత్రికి తీసుకువెళ్లారు .

## సరదాగా. సంతోషంగా.

- బీసీ గురుకుల బాలుర పాఠశాల టేకులపల్లి విద్యార్థుల గార్డెన్ పార్టీ





**టేకులపల్లి, డిసెంబర్12, ప్రజా జ్యోతి :** మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల గురుకుల బాలుర పాఠశాల విద్యార్థులకు శుక్రవారం పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.రవీందర్ ఆధ్వర్యంలో గార్డెన్ పార్టీ ను మండల పరిధిలోని కుంటల్ల గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో గార్డెన్ పార్టీ ను సరదాగా సంతోషంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురుకులం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను,మానసిక ఉల్లాసాన్ని పెంపొందించే ఉద్దేశంతో గార్డెన్ విహారయాత్ర నిర్వహించామని, విద్యార్థులను తరగతి గదులకే పరిమితం చేయకుండా శారీరక,మానసిక ఉల్లాసం కోసం కలిసిమెలిసి ఉండటం,ప్రకృతిని ఆరాధించడం వంటి విషయాలకు అవగాహన కల్పిస్తున్నామని, ఇలాంటి కార్య క్రమాలు ఏర్పాటు చేయడం వలన విద్యార్థులకు ప్రత్యేక అనుభూతి కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు, బోధ నేతర సిబ్బంది గార్డెన్ పార్టీలో ఆటలు ,పాటలు, నృత్యాలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలతో ఉల్లాసంగా గడిపారు. ఇటువంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్.సి.ఓ రాంబాబుకి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డి.సి.ఓ బ్యూలా రాణి కి,సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్ , ఏటీపీ వెంకన్న, డిప్యూటీ వార్డెన్ రవిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# మోకాళ్ళ లావణ్య కృష్ణ ప్రసాద్ గెలుపు పంచాయతీ అభివృద్ధి





**ఇల్లందు, డిసెంబర్ 12, ప్రజాజ్యోతి:** గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా సిఎస్పీ బస్తీ పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మోకాళ్ళ లావణ్య కృష్ణప్రసాద్ గెలుపు పంచాయతీ అభివృద్ధికి దోహదపడుతుందని ఆ ప్రాంత ప్రజలు అభిప్రాయపడుతున్నారు. పంచాయతీ ఎన్నికలలో శుక్రవారం ఆ పంచాయతీలో ముమ్మర ప్రచారం నిర్వహించారు. మాజీ ఎంపీటీసీ పాయం కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రస్తుత ఎమ్మెల్యే కోరం కనకయ్య సహకారంతో పంచాయతీలో ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టడం జరిగింది. పంచాయతీ ప్రజలందరూ ఆలోచించి మరో మారు సర్పంచ్ గా మోకాళ్ళ లావణ్య కృష్ణ ప్రసాద్ ను ఆదరించి ఓట్లు వేసి గెలిపిస్తే మరల ఎమ్మెల్యే కోరం కనకయ్య సంపూర్ణ సహకారంతో మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందని సర్పంచ్ అభ్యర్థి మోకాళ్ళ లావణ్య కృష్ణ ప్రసాద్ పేర్కొంటున్నారు. ఎన్నికల ప్రచారంలో ప్రజల నుండి అనుహ్య స్పందన వస్తుంది. సిఎస్పీ బస్తీ పంచాయతీ ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మోకాళ్ళ లావణ్య కృష్ణ ప్రసాద్ ను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలుస్తుంది.

## ఆదరించి ఓటెయ్యండి.. అభివృద్ధి చేస్తా...

- అవినీతి రహిత పాలనే లక్ష్యం
- ముత్యాలంపాడు స్వతంత్ర అభ్యర్థి పోడియం వెంకట కృష్ణ



**ములకలపల్లి, డిసెంబర్ 12, ప్రజాజ్యోతి :** అవినీతి రహిత పాలనే లక్ష్యంగా ముందుకు వస్తున్న ఆదరించి ఓటెయ్యండి అభువృద్ధి చేసి చూపిస్తా అని ముత్యాలంపాడు స్వతంత్ర అభ్యర్థి పొడియం వెంటకట కృష్ణ కోరారు. శుక్రవారం గ్రామ పంచాయితీ ఎన్నిక ల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిని లక్ష్యంగా చేసుకొని సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో త్రాగునీరు ,రోడ్లు ,డ్రైనేజీ,పారిశుధ్యం ,యువత ఉపాధి వంటి ప్రధాన అజండాతో పోటీలో నిలబడినట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ వనరులను కాపాడి పంచాయతీ ప్రజల అవసరాలకు అనుగుణంగా ఉపయోగించడం తోపాటు పంచాయతీ నిధులను గ్రామసభలు ఏర్పాటు చేసి ప్రజల భాగస్వామ్యం తో ప్రజల సమస్యలు పరిష్కారం కొరకు సక్రమంగా ఖర్చు చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటుకు ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతిఒక్కరికి చేరవేయడం, పెసా కమిటీ ఏర్పాటు చేసి ప్రజలను పాలనలో భాగస్వామ్యం చేస్తానని తెలిపారు.అవినీతి రహిత పాలనే లక్ష్యంగా ముందుకు వస్తున్న, నమ్మకంతో ఓటేస్తే విధేయుడుగా పనిచేస్తానని అన్నారు. మీ అమూల్యమైన ఓటును పర్సు గుర్తుకు వేసి సేవ చేసే అవకాశా న్నీ ఇవ్వాలని కోరారు.

## పంచాయతీల అభివృద్ధి బాధ్యత నాది

- -కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యులను ఆదరించండి: ఎమ్మెల్యే



**ఇల్లందు, డిసెంబర్ 12, ప్రజాజ్యోతి:** గ్రామపంచాయల అభివృద్ధి బాధ్యత తనదని ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు. గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండలంలోని బొజ్జాయి గూడెం, పూబెల్లి, బాలాజీ నగర్, ఇందిరానగర్, సిఎస్పీ బస్తీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యులను గెలిపించాలని కోరుతూ ఎమ్మెల్యే కోరం కనకయ్య రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యులను ప్రజలు ఆదరించి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేతల్లో చేసి చూపే ప్రభుత్వం అని, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా అభివృద్ధి, సంక్షేమ పథకాలను కొనసాగించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 100కు పైగా పంచాయతీలను గెలుచుకోవడం జరుగుతుందని, రాష్ట్ర వ్యాప్తంగా మొదటి దశ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అగ్రభాగాన నిలిచిందని తెలిపారు. అనంతరం పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మండల అధ్యక్షుడు పులి సైదులు, మాజీ వైస్ యంపిపి మండల రాము, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, నరసింహారావు, చిట్టిబాబు, కాకటి భార్గవ్, వల్లాల రంజిత్, పాయం కృష్ణ ప్రసాద్, చీమల వెంకటేశ్వర్లు, బండి ఆనంద్, సందుపట్ల రాజేందర్, మైనారిటీ సెల్ జిల్లా కార్యదర్శి మహమ్మద్ ఇబ్రహీమ్, సిపిఐ పట్టణ కార్యదర్శి బాస శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



## పూనెం కవిత గెలుపుకై ముమ్మర ప్రచారం

**ఇల్లందు, డిసెంబర్ 12, ప్రజాజ్యోతి:** మండలంలోని విజయలక్ష్మి నగర్ గ్రామ పంచాయతీ సిపిఐ మద్దతుతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పూనెం కవిత ను గెలిపించాలని శుక్రవారం కాంగ్రెస్, సిపిఐ శ్రేణులు ముమ్మర ప్రచారం నిర్వహించారు. గత గత పంచాయితీ సర్పంచ్ గా పూనెం కవిత పంచాయితీని ఎమ్మెల్యే కోరం కనకయ్య సహకారంతో అభివృద్ధిలో పరుగులు పెట్టించడం జరిగిందని, మరో మారు పూనెం కవిత ను ఆదరించి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. పంచాయతీ పూనెం కవితతో వార్డు సభ్యులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పూనెం సురేందర్, సిపిఐ నాయకులు శ్రీనివాస్, గుగులోత్ కృష్ణ, కాంగ్రెస్, నాయకులు జీవి భద్రం, ఎట్టి హరికృష్ణ, సామ్రాట్, వడ్ల శ్రీను, పూనెం మధు, నీలపు రమేష్, గాలిపల్లి స్వరూప, కాంగ్రెస్, సిపిఐ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

